## హోతీ(కె) డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద నీటి సమస్య, వీధిదీపాల సమస్య పరిష్కరించాలి



సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో 3గంటల పాటు బైఠాయింపు
మున్సిపల్ ముట్టడి
స్పందించిన మున్సిపల్ చైర్మన్
చైర్మన్ హామీ అమలు కాకుంటే మళ్ళీ ఆందోళన




శుక్రవారం 3 జులై 2026 పేజీలు : 8

# బోనస్ కోసం రైతుల ఎదురుచూపులు

**సన్నాలకు బోనస్ చెల్లించని కాంగ్రెస్ సర్కార్.. ఎకరాకు రూ.500 చొప్పున ఇస్తామని ప్రకటన**

**మెదక్ జిల్లాలో రూ.18.14 కోట్ల పెండింగ్**



మెదక్

అధికారంలోకి వస్తే అన్నదాతకు ఎన్నో చేస్తామని కాంగ్రెస్ హామీలు ఇచ్చింది. సన్నవడ్లు సాగు చేస్తున్న రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించింది. మెదక్ జిల్లాలో యాసంగిలో 100 కేంద్రాలు ఏర్పాటు చేసి 9733 మంది రైతుల నుంచి 36,278 వేల మెట్రిక్ టన్నుల సన్నవడ్లు ప్రభుత్వం కొనుగోలు చేసింది. కొనుగోలు కేంద్రంలో వడ్లు అమ్మిన రైతులకు ప్రభుత్వం రూ.18.14 కోట్ల డబ్బు పెండింగ్‌లో పెట్టింది. దీంతో రైతులు బోనస్ ఎప్పుడొస్తుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారు. యాసంగిలో రైతులు రూ.లక్షలు ఖర్చు చేసి సన్నవడ్లు పండించి, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినా ఫలితం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నమ్మి మోసపోయామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెదక్ జిల్లాలో 533 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇం దులో సన్నాలు కొనేందుకు 100 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో 95,313 మంది రైతుల నుంచి 4.21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నారు. ఈ ధాన్యం 65 రైస్ మిల్లులకు తరలించారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన ధాన్యానికి రూ.1077 కోట్లు చెల్లించారు. 5 వేల మంది రైతులకు సుమారు రూ.78 కోట్ల బోనస్ చెల్లించాల్సి ఉంది. యాసంగిలో రైతులు పండించిన సన్న వడ్లకు ఇస్తామన్న బోనస్‌ను సీజన్ ముగిసినా ప్రభుత్వం ఇవ్వలేదు. దీంతో రైతుల ఆశలు నీరుగారిపోతున్నాయి. వానకాలం సాగుకు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను రైతులు ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొన్నది. రైతులు తూకాలు వేస్తున్నారు. నాట్లు వేసేందుకు భూములు సిద్ధం చేస్తున్నారు.

# తోకముడిచిన కాంగ్రెస్ మంత్రులు.



తెలంగాణ భవన్‌కు చర్చకు
జూపల్లి రాకుండ
బిఆర్ఎస్ నాయకులను
చర్చకు పిలిచి
తోకముడిచిన కాంగ్రెస్
మంత్రులు
ఎస్సి కార్పొరేషన్ మాజీ
చెర్మెన్ వై.నరోత్తం

# చేనేత సంఘ ఎన్నికల్లో 'మగ్గం' సెంటిమెంట్

**కార్మికుల కష్టాలు తెలిసిన వారికే పట్టం కట్టాలనే చర్చ**

జోగిపేట చేనేత సహకార విక్రయ ఉత్పత్తి సంఘం ఎన్నికల్లో ఈసారి "మగ్గం కష్టం తెలిసిన వారే సంఘాన్ని నడిపించాలి" అనే చర్చ జోరుగా సాగుతోంది. పదవుల కంటే చేనేత కార్మికుల సమస్యల పరిష్కారమే ప్రధాన అంశంగా మారడంతో ఎన్నికల వేడి పెరిగింది.



